వాయునందనశతకము.

(శ్రీరామాయణకథామాలాలంకృతము)

ఉ॥ శ్రీరమణీయవేష! సురసిద్ధనిషేవితకీర్తిఘోష! వి
స్ఫారయశోభిలాష! రజతాచలచాలనకీర్తిశోష! దు
ర్వార పరాక్రమోత్కట వివర్ధితతేజ! సమీరణాంజనా
స్ఫారతపఃఫలోదయ! కృపామయ! ధీమయ! వాయునందనా! ౧.

సీ॥ నిజముగ నామనంబునను నిన్నే శరణ్యముగాఁగ నమ్మి దు
ష్ప్రజలొసరించు విఘ్నముల బాపెదవంచు దలంచువాఁడ భా
నుజసచివుండవై రఘుతనూభవు దౌత్యము నిర్వహించి భూమి
జకును సంతసంబొసగు మేటివి గావొకొ వాయునందనా!

॥ నీచులు నీదుభక్తులను నిందలు మోపదలంచి రియ్యెడన్
యోచనజేయు మెల్లయును నొప్పిదమున్ విధియించబూనుచున్
యాచనజేతు నిన్ను పరిహాసము జేయకుమయ్య యెల్లసం
కోచములన్ దొరల్చి నను గూర్మిని గావుము వాయునందనా! ౩

॥ పరుల కొకింతయైన పరిపంథుడగాను మదీయకార్యమే
స్థిరముగ యుక్తమౌ పగిది సిద్ధినిగాంచ భజింతు నిన్ను ని
ష్ఠురుణ వహింప బోకుము యశంబఖిలంబాగి నీదె గావో కో
శరణశరణ్య దీనజనచందనసంధవ వాయునందనా! ౪

॥ రావణు డద్రిజారమణు రమ్య నికేతనమైన శైలమున్
గావరమొంది యెత్తుతరి గామవిరోధి తలంపు నిక్కమై
పావనమైన రూపమున భాసిలి యంజన కుక్షిని వి
శ్వావనమూర్తివైతివి ప్రచండ పరాక్రమ! వాయునందనా! ౫

॥ అంజన కుద్భవిల్లి సముదంచిత భంగి గ్రసించ లస
త్కంజహితున్ ఫలంబనుచు దామసవృత్తి జరించవే మునుల్
భంజిత కుంజ పుంజముల భ్రాంతిలి శాపమొసంగ గుప్తమై
రంజిలవే విరించి వరరాజము లొప్పగ వాయునందనా! ౬

॥ నీదు సముద్భవోన్నతియు నీదు పరాక్రమ విక్రమాదులన్
మోదముగల్గి చెప్పుటకు మూర్ఖుఁడుతో దలకొన్న శక్యమే
కాదదియైన మానసము గైకొనె నెమ్మని పూర్తిచేయగా
మీదియె భారమింక దరి మెల్లగ జేర్పుము వాయునందనా! ౭

। సురలను వేపు రావణుని సూదనమున్ నెరవేర్ప ధాత్రి కా
నరులకు మేటివై దనరి నర్మిలి వానర దివ్యమూర్తివై
సరసిజబాంధవాత్మజుని సమ్మతిజేరి తదీయసోదరున్
గాన ఋష్యమూకమున బూనికనుంటివి వాయునందనా! ౮

వాయునందన శతకము.

ఉ॥ సత్య చరిత్రమెల్లయును సప్పితమై దశరాజ్ఞె జెప్ప నా
సాధ్యము గామి మానితిని జారుతరంబుగనుండి యుండినన్
సాధ్యమటంచు బూనితిని సమ్మతి నియ్యెడ రామచంద్ర సా
న్నిధ్యమునుండి వాంఛితము నిండి ఫలించగ వాయునందనా! ౯

ఉ॥ పుట్టినమీద బండనుచు బుట్టెడి సూర్యుని మ్రింగి వజ్రిచే
పట్టిన వజ్రపాతమున భంజితమై హనుభాగ మేర్పడన్
బట్టువహించి నిర్భయము బల్మిని మీఱనకుండ పెంచి చే
పట్టెగదా! నినున్ సురలు బ్రహ్మయు వేడగ వాయునందనా! ౧౦.

ఉ॥ దినకరుచెంత విద్యలను ధీరత బొందితి వాక్యగౌరవన్
దినకరపుత్రు మంత్రియన దివ్యయశంబు వహించి మించి యం
జనసుతు సీతఁ జెందితివి సర్వనిగంత్రము లాశ్రయించు వా
రిని బదిమార్చ్చ బూనితివి యెలగ ధాత్రిని వాయునందనా! ౧౧.

ఉ॥ కమల భవాస్త్ర మొక్కటిని గాక సమస్త మహాస్త్ర జాలమున్
సమరముఖంబునన్ జెరుచు సంపద యొప్పగ గామరూపివై
క్రమముగ బ్రహ్మచర్యము వినోదిల నిమ్ముల బుష్యమూకమం
దమరవరాత్మ జాంత సమయంబాగి కోరవె వాయునందనా! ౧౨

ఉ॥ నీదు హితానుగుణ్యముగ నీరజనాభుడు రామమూర్తియై
మేదిని రాఘవాన్వయ సమృద్ధిని బెంచి సుమిత్ర సూతియౌ
సోదరు లక్ష్మణున్ గలసి శోభిలి మైథిల కన్యకామణిన్
మోదముతోడ జేకొనడె మోహము చొప్పడ వాయునందనా! ౧౩

ఉ॥ రాముడు సీతతోఁ గలసి రంజిలి లక్ష్మణు గూడి ధీరుడై
కామిత దండకంబునను గాపురమున్ దగ జేయబూని యు
ద్దామయశంబుతో దసరి దానవమూకల మీట రావణుం
డామిక మొప్ప సీతగొని యార్చుచు నేగడె వాయునందనా

శా॥ రావణ నీతయా మిథిలరాజకుమారిక మిమ్ము గాంచి శో
కావహ మగ్నయై తనదు యాభరణంబుల మూటగట్టి నా
నా విధయోవసల్ బ్రబల నర్మిలి మీకడ బారవేయగా
దైవ నియోగమై గనెడి ధన్యత గాంచవె వాయునందనా! ౧౫

ఉ॥ అట వనమందు రాముడు నిజాంగన గోల్పడి సానుజుండునై
కుటజ గుహాదికంబులను గ్రుమ్మరి జానకిగాన కెంతయున్
నటకట కుంది ఘోరమగు కానన మందొగి యేగి పంప చెం
గట నిలువంగ వారలను గానగ నేగవె వాయునందనా! ౧౬

ఉ॥ పోనగడే మాటలన్ మనుజ పుంగవులన్ గరగించి వెంట తో
వెనరుహా మిత్రసూనునికి ప్రీతినొసర్చ దలంచి మూపునన్
యసమ సమీర వేగమున యచ్చటనుండి వహించి మించి సా
హసమున ఋష్యమూకమున హాయిగ జేర్పవె వాయునందనా! ౧౭

ఉ॥ అనుజుని కోపభీతి నటులర్కతనూజుడు ఋష్యమూకమం
దునికి వహించి నిర్భయతనుండి రఘూద్వహుల దర్శనంబునన్
ఘనమగు సంశయంబెసగ గశ్మలమొందు వెఱంగు చేకొనన్
దినకర వంశ శేఖరుల దెచ్చితి వట్టుల వాయునందనా! ౧౮

చ॥ దినకరసూను నాత్మగత దీనత బాపి సమానకార్యులై
దనరెడి రాఘవార్కజుల దౌత్యమునందు బ్రవీణ తేర్పగన్
పనుచు సఖిత్వమిద్దరికి మాన్యత గాంచగ నగ్నిసాక్షిగా
నొనరిచి తౌర నిష్కపట ముల్లసిలంగగ వాయునందనా! ౧౯

చ॥ జనకజ వేసిపోయిన ప్రశస్త నిజాభరణాదికంబులన్
గొని రఘురాము ముందటను గూర్మిని నిల్పి సఖిత్వబాంధవం
బనుపముగాగ జేసి వనితాపహృతిత్వ మహాపరాధియా
నరవర్యు వాలినెడ వైరము బెంపవె వాయునందనా! ౨౦

వాయునందనశతకము.

ఉ॥ ఆపుజవిరోధహేతువిషయంబు బాగి దేటబడంగ వాలి న
స్సూర్యతబడవేసి వానరసమూహము భానుజు మెప్పుజేయు రా
ఘవుని వరిస్ఫుటుంగను మోదముతో గొని రామునాజ్ఞ జే
జనకసుతన్ గనుంగొనవె సత్కృతిబూనవె వాయునందనా! ౨౧.

చ॥ వనచరవీరులన్ గలసి వార్ధిసమీపము జేరి చింతతో
మునుగతి బక్షిరాడ్వరుని ముఖ్యసహోదరుడు సీత లంకలో
మానుట సెల్వరింగి యచ్చటికి మార్గము దోచకనుండ సౌహృదున్
వనటను మాన సాగర మహార్ణవ దాటవె వాయునందనా! ౨౨

చ॥ జలధిని దాటుచేగమున నాగిని దాగిన మైనకాద్రిజుం
డనునయమొప్ప గాంచి … నెల్ల ద్రవ్యింపుచున్
దనుబరీక్ష చేయుటకు … ఘన ధీరతన్
జెనకి జయించవె సురాలు … మెచ్చగ వాయునందనా! ౨౩

ఉ॥ కినుకను సింహికాగ్రహము … దుర్వదలించి …
మనుముపై మర్త్యఘూలిము … శౌర్యబలంబు …
దనుజుల ధామకేతువని … దోచగ … కజేరవే
వనచరరూపమున్ … బూనవె వాయునందనా! ౨౪

ఉ॥ జలనిధి దాటి … చరించి …
వెలయవతో బురంబు జొర మేలుగ సె లంకిణి యడ్డగింపగా
ఒకమిని దాని గెల్చి … పట్టణంబు వా
కిలి విడపించి చొచ్చి పరికించవె సీతను వాయునందనా॥ ౨౫

ఉ॥ గమునగము వేగమున గేవల వాయువు భంగి జొచ్చి ని
స్సాంద్రము మనోధృతిన్ దనరి సర్వవిధంబుల నొప్పు కామినీ
స్తోమము గన్నులారగని సుప్త వరాంగన లందు రావణు కాం
తామణి గానలేక బరితాపము జెందవె వాయునందనా!

ఉ॥ శ్రమకము తోడనొప్పియును దాల్మిని గాంచవె యాయశోకమం
దమర వధూత్ర మొత్తమమహామహిమాద్భుత దివ్యగేహముఁ
హిమకరమాలికానికరహృద్యవిలోకనజాలశాంత్ర మ
న్మథదనుజాంధకారమగు రాముని కామిని వాయునందనా! ౨౭

ఉ॥ రామునియందె చిత్తమిడి రాక్షసకాంతల మధ్యనొప్ప కాం
తామణి జానకిన్ గని మదంబును శోకము బెగ్గలంబుగా
నామెను బల్కరించుకొను నాశ మనంబు నలంకరించగా
ప్రేమను బత్రిషండము పరిచ్ఛదమిచ్చెగ వాయునందనా! ౨౮

ఉ॥ ఆతరుశాఖమీఁద సమయంబును వేచుచునుండి యుండ సం
జాత మనోవికారమున సజ్వర మావనభూమి కా సిరన్
చిత్రవివేకిన్మై దనుజవీరుఁడు రావణుడేగుదెంచు ని
ర్యాతరవంబునన్ బదిలముచ్ఛట నుండవె వాయునందనా! ౨౯

ఉ॥ దశవదనుండు వచ్చుటను దవ్వుగ గాంచి శరీరధర్మముల్
వశమున వత్తఁలంగ రఘువంశకులాంగన గడ్డిపోచనే
దశముఖదృష్టి కడ్డమిడి ధైర్యము జేకొని వానిదౌష్ట్య మ
త్యశుభదమౌటచేత వసట్రందుట గాంచవె వాయునందనా! ౩౦

చ॥ నయమున దర్జనంబునను నర్మమునన్ విఫలార్థమేర్పడన్
హయవదనాది దైత్యయువిభావళి శాసనచేసి రావణుం
డయశము జొప్పడంగ జను నంతట జానకి యాత్మహత్యకై
స్వయముగ గొమ్మమీద సిగవైచుట గాంచవె వాయునందనా! ౩౧

ఉ॥ జానకి నిశ్చయంబుకడు సంకటమిచ్చుటజేసి వేగమే
దానిని మాన్ప రామచరితంబును గానముచేసి మోదము
న్మానిని కెంచ నంగరము నుక్కువతోడ నొసంగి దుఃఖమున్
మానగజేయవే దనుజమండలి నిద్రిల వాయునందనా! ౩౨

ఉ॥ కాలవిశేషదోషమున గష్టములందెడి రాముకామినిన్
శీలముతోడ రాముకడ జేర్చదలంచి యెఱుంగజేయగా
చాలిక జేసి సీత కపిక్షిత్వమటంచు వచించ ఖిన్నతన్
శైలవరంబు బోలు నిజసత్త్వము జూపవె వాయునందనా! 33

ఉ॥ గురుతర కామరూపమున గూర్మిని మేరునగంబు తుల్యమౌ
సురుచిర కాయమయ్యెడల జూపి తదీయ హితానుకారివై
గరిమ నిజాకృతిన్ మరల గైకొని యామె యొసంగినట్టి సుం
దర మణిరాజమున్ బడసి ధన్యత గాంచవె వాయునందనా! 34

ఉ॥ కాకవిభంజనంబు తిలకంబును గాంత్రు దొనర్చు గాధ సు
శ్లోకుని కానవాలుగ విశుద్ధమనంబున జెప్ప సీత క
స్తోక కుతూహలంబొనరు సూక్తుల నమ్మిక నిచ్చి వేగ ని
ర్వ్యాకుల ధైర్యమొప్ప రణరంగము బూనవె వాయునందనా! 35

ఉ॥ వచ్చినకార్యమే నెఱపువాడొక దూతయనంగనా నెత్తా
వచ్చిన వాతన్ రావణు డవశ్య మెఱింగెడి యుక్తమౌగదా!
ఱచ్చెగ వృక్షవాటిని వైరము బూని యశోకకానన
మ్ముచ్చెము లేని శౌర్యమున నూడ్చవె మున్నటు వాయునందనా

చ॥ వనమటు భగ్నమౌట వనపాలకు లయ్యెడ గాంచి వేగము
న్దనుజవరేణ్యు మ్రోల విశదంబొనరించిన నుగ్రమూర్తులై
యనిపిన కింకరవ్రతతి నాలమునన్ మడియంగజేసి యు
ద్యానమున చైత్య దేవళము వ్రచ్చవె క్రుద్ధత వాయునందనా! 3

చ॥ రణహతశేషకింకరులు రావణుచెంత బరాజయమ్ము
వ్రణ నిజదేహ జాలముల సర్వము జెప్ప బ్రహా
గుణగణదుర్జయున్ బనుప గోపము తీ
రుణ పరిస్ఫూర్తిన్ దునిమి రూపఱ జే

అంతట మంత్రిపుత్రులను నాజికి బంప విచిత్రమూర్తివై
క్రాంతసమస్త దిగ్వితతి భ్రాజిలి కాలనుజేత రాయుచున్
వాంతిలు శోణితాదుల వార్లిగ జేయవె వారి నేగ్గురిన్
శాంతి యొకింత లేకయును సత్వరమున్నెడ వాయునందనా! ౩౯

|| సచివకుమారు లప్పగిది జచ్చుట గాంచి దశాస్యుడుగ్రుడై
ప్రమద బలాఢ్యులైన సచివప్రవరాగ్రుల పంచకమ్ము న
దుచిర శరాస్త్రసంపదనిరుద్ధుల నంపిన బంచకమ్మునన్
రచితయమాలయాతిథులుగ రంజిల జేయవె వాయునందనా! ౪౦

సురలను లెక్కగైకొనని శూరులు దోర్బలభంగి ప్రమ్మగన్
జరమును దలంచి వేసటను జింతిలు రావణు నాలకించి వే
గిరము కుమారు డక్షుడొగి కేవలపాప పరాక్రమంబునన్
దురము నొనర్ప డీకొనడె దోర్బల.మొప్పగ వాయునందనా! ౪౧

అక్షకుమారు డప్పగిది నాహవభూమిని విక్రమించినన్
బక్షివరుండు పన్నగము బట్టి విదల్చెడి రీతిదోచ బ
ల్యక్షము వానిబట్టి మహాదద్భుత లీల వధించి మించవే
రాక్షససైన్యమెల్లెడ బరాభవ మొందగ వాయునందనా! ౪౨

చ|| తనయుని చావుచే మిగుల తత్తర పాటొనగూడ రావణుం
డనిమిషరాడ్విజేత సపుత్రునాజికి బంపడె నిజేశ్వరుల్
ఘనమగు కశ్మలంబునను గార్యవిమర్శన మాచరింపగా
వనరుహసూతి సంతసిల వాయువు భీతిల వాయునందనా! ౪౩

చ|| ఖరశరు డింద్రజిత్తు విశిఖంబుల దిక్తతి గప్పచున్ వడిన్
దురమున దేజరిల్ల బదదోర్నఖ దంతశరప్రచండతన్
స్థిరతర దైత్య లక్ష్యమును జిందర వందర జేసి దైన్యము
చ్చెరు వేసగన్ జరించవె విజృంభిత చాతురి వాయునందనా! ౪౪

చ॥ తన శరలక్ష్య సంపదటు దక్కమి భీతిలి దైన్యమాత్మలో
వెనగొన దైత్యుడయ్యెడల పెద్దగు జింతిలి వేరుదోచమికా
వనరుహ సంభవాస్త్రమున వధ్యత లేమి తలంచియంత బం
ధనమున్న నసజేయ నిను దాకొనబూనడె వాయునందనా!

చ॥ గరిమ బితామహాస్త్రమున గట్టదలంచిన దైత్యు గాంచి స
త్వరముగ నెల్ల డెందముల చాల్మికలంకము గాంచ నిజా రే
శ్వరులు విరంచనుత్ స్మర... సల్పుచునుండగ రక్షణా...
జ్వరమును బొందవైతివి ప్రశస్త మనోధృతి వాయునందనా!

చ॥ తనువు మహాస్త్రపాతమున దాడితమై నిజ జేష్ఠమాస వ-
వనరుహసూతి దివ్య వరవైభవ మయ్యెడ సంస్మరించుచున్
మనమున ధైర్యమింతయును మానక రాముని నాత్మ... స
... వెలుంగవె నవీన విధంబున వాయునందనా!

...మ్ము దనరి దైత్యభటుల్ శణవల్కలాదులన్
పావనమౌ నదేహమున బంధనముల్ దగజేయ వెంటనే
యా విబుధాళి సంతసిల నబ్జభవాస్త్రము వీడిపోవగా
రావణ సూతి భీతి బవరంబున జెందడె వాయునందనా!

చ॥ మరియొక భంగి కార్యమును సాసక జేయగలేక దైత్యు ని
ద్దర భయమొందుచుండినను ధీరత రావణుతో బ్రసంగ ము
త్తరి నొనరింప నోపునని తద్వ్యథలెల్ల సహించి యుండి యా
గరిమ దశాస్యు మోలికను గైకొని పోవొకో వాయునందనా!

చ॥ దశముఖు సమ్ముఖంబునను దద్దయు గాగల వాక్ప్రచారముల్
విశదముగా నొనర్చిన భవిష్య విశేష ఫలంబు పేర్మినా
విశసన తుల్యమై దనరు విస్తృత వాలముగాల్చ సీతచే
...శమిత్రవహ్ని దాహమొగి భాసిలె గాదొకో వాయునందనా!

చ॥ దనుజవరేణ్యు నాజ్ఞనటు దాహితమయ్యును శీతలంబుగా
జనకసుతాప్రభావమున శాంతముజెందిన వహ్నితృప్తికై
పనిగొని లంక నెల్లయును భస్మముగాగ బరాక్రమించినన్
దనుజులు బాలవృద్ధ సహితంబుగ మ్రగ్గగె వాయునందనా! ౫౧

చ॥ అసుర నికేతనంబులు నగ్నిసమర్పణమంది కూలగా
కసిమసిజెంది జీవతతి క్రందియడంగ దృణోపమంబుగా
బ్రసరితమైన నార్తరవ బాధితమై దిశలొప్ప సీతకై
వ్యసనము జెందవే కుశలవార్తల నెరుంగక వాయునందనా! ౫౨

ఉ॥ చారణు లాకసంబునను జానకి సౌఖ్యము ముచ్చటించగా
దీరిన మానసవ్యథల దెప్పున నామెనుగాంచి ధీరతన్
వారినిధిన్ దరించుతరి వాయువు నందితమై వెలుంగ నో
ప్పారు పతంగరాట్ప్రతిభ భాసిలవే మును వాయునందనా! ౫౩

చ॥ వనధి తరించువేగమున వారిద గర్జన సన్నిభంబుగా
వినబడు నాదమయ్యెడల వీనులబండువు బెంప నద్దరిన్
వనచరులెల్ల గూడి నిజవాలములెత్తుచు వృక్షశాఖలన్
గొని తగపైకి చూడుక్కలిడి గూర్మి వెలుంగరె వాయునందనా! ౫౪

చ॥ కనబడె సీతయంచు ఘనకౌతుక వాక్యము నుచ్చరించుచున్
వనచర మిత్రసంతస మవార్యముగాగ ధరిత్రిడిగ్గి వా
రొనరగజేయు సత్కృతుల నుబ్బువహించి ఫలాదులానుచున్
మనవె కథాప్రసంగముల మున్ననగైకొని వాయునందనా! ౫౫

చ॥ వనధిని దాటు టాదిరఘువర్యుని కామిని గాంచివచ్చు వా
ర్తను వివరించి మిత్రసహితంబుగ గౌతుక ముప్పతిల్లగా
జని మధుపాన సక్తులగు సఖ్యుల కోరికదీర్చి వేగ మా
యినకులవర్యు సన్నిధిని నిమ్ముగజేరవె వాయునందనా! ౫౬

చ. రాముని సన్నిధానమున రాక్షస మధ్య వసించియుండు త
త్స్వామిని పత్నిగా నెంచు భంగి వచించి శిరోమణీంద్ర ము
ద్రామయ యశోభిరాముడును నట్టియు భక్తి నొసంగి రాఘవు౯
మతి శాంత హృద్వ్యథను దీర్చి జేయవె వాయునందనా! ౫౭.

చ॥ జనకజ గాంచనైతి గొనసి సాహసముగ గసి సత్కరించ నె
య్యమున వేసుగానక సమస్త హితుండగు నుండ గౌగిట౯
గొని రఘురామభూపతి యెంతొ గాత్రు జనంబును గుర్తించి చే
ర్చు మగద నీ శరీరమున స్వీయబలంబును వాయునందనా! ౫౮.

ఉ. దానను చికీర్షయుగ దలచి దాశరథి సైన్య బలాధికంబుల౯
మోదమున విష్ణుమీదట సముద్రతరణంబును నాజ్ఞ చేయగా
నా మహాత్ము రాముని మహావేశక మూర్తిని జేర్చి మోయుచు౯
పదము భక్తి భావమును సమ్మతి జూపవె వాయునందనా! ౫౯.

చ॥ జనక సమాన వేగులగు పంకరుహాప్త సుతాది వీరులా
హవమున రావణుని చంపు హర్షములతో వెలుగొందగ వార్ధి దా
టుచు వనరాజిలో నిజవనాశ్రమ రాముడు నిల్చె తోయధి
స్తవ మొనరించు మంత్రి మహాబాధ్యత బూనడె వాయునందనా! ౬౦

ఉ॥ నీరధితీర మండపముల నిల్చిన రాముని రావణానుజుం
డారయ జేరవచ్చిన సహాయము నిచ్చి సఖిత్వమేర్పడ౯
గూరిమి జూపి కార్యమనుకూల్యముగా దరిచ్చి సాగరో
త్తారణ కార్య భారమున దాల్చి వహింపవె వాయునందనా! ౬౧

ఉ॥ చేరిన యా విభీషణుని చెల్మికి సంతసమంది రాముడో
ప్పారు సుహృత్స్వభావమున భాసిలి లంకకు రాజు చేసి వి
స్తార యశోభిరాముడు సాగరము దరియించ వేగ దో
స్సారము జూపడే దశదిశల్ వెలుగొందగ వాయునందనా! ౬౨,

ఉ॥ సాగరు డా రఘూద్వహుని సాయక తీవ్రము నోర్వలేక ని
ర్వేగతరంగుడై నిజశరీరముతో బొడసూపి శైల సం

యోగముచేత నొప్పు శతయోజన సేతువు గట్ట శిల్పి శా
స్త్రాగమ వేత్తయౌ నలుని దగ్గ నియుక్తుడ వాయునందనా! ౬౩

ఉ॥ నలకృత సేతుమార్గమున నర్మిలి లంకను జేరి పేర్చినన్
దలవ దశాస్య సూనుడొగి దుస్సహ నాగమహాస్త్ర బద్ధులై
యిలబడ రామలక్ష్మణుల నిష్క్రియుల జేయగ వైనతేయుడున్
బలిమిని సర్పబంధనము బాయగజేయుడె వాయునందనా! ౬౪.

ఉ॥ రాక్షసముఖ్యు డంప సురగాఢ్భయదోజ్జ్వలుడై దనర్చు ధూ
మ్రాక్షుడు యుద్ధరంగమున రావణుబోలి విరాజిల్లంగ గ్రో
ధేక్షణ తీక్ష్ణవహ్నినటు నేత్రయుజేసి నగోత్తమంబునన్
దక్షుణ గూలనిన్ దునిమి దర్పము జూపవె వాయునందనా! ౬౫.

చ॥ తదుపరి వజ్రదంష్ట్రుని సదిదంబున నంగదు డాజి ద్రుంపగా
విదితయశుం డకంపనుడు వేగముగా రణకేళి నల్పినన్
కదియుచున వానినొర్చి నిజముష్టి నిపీడితు జేసి చెట్టుచే
జదమవె వాని మస్తకము చిట్లిపడంగగ వాయునందనా! ౬౬.

ఉ॥ నీలునిచే బ్రహస్తు డొగి నిర్గన పిమ్మట రావణుండు దు
శ్శీలుడు వచ్చి లక్ష్మణుని శీఘ్రము శక్తిని గొట్ట ముష్టిచే
నాలమునందు మూర్ఛిలగ నారయవాని నోనర్చి లక్ష్మణున్
మెలగ రాము జేర్పవె నిలింపులు మెచ్చగ వాయునందనా! ౬౭.

చ॥ అరదమునందు మూర్ఛిలియు నంతట మేల్కొని నట్టిరావణున్
దురమున దాకు రామునికి దోడ్పడ నయ్యెడ వాహనంబువై
స్థిరముగ నిల్వ దైత్యు డొగి దీనత జెంది వినష్టచాపుడై
పరిపరి బారి పోయెగద బింకము డిగ్గుచు వాయునందనా! ౬౮.

చ॥ ఘనుడగు కుంభకర్ణుడని గాలుని బాంధవుడై చనంగ మీ
రిన తమకంబు తోడ జెలరేగి నరాంతకు డాడిగా దశా
స్యుని తనయుల్ మహోదరుడు నుద్ధతి బోరొనరించ నంగదుం
డనుపముడై నరాంతకుని నాజిని ద్రుంపడె వాయునందనా! ౬౯

ఉ॥ అంతట భీకరుండగుచు నాలము జేయ గడంగినట్టి దే
వాంతకు ముష్టిఘాతమున యామ్యపురాతిథుఁ జేసి యాజి ని
ర్ధాంత నిరుక్త శక్తి సముదంచిత భంగి దగన్ ద్రిమస్తకున్
వింతగ ఖడ్గపాతమున విద్ధుని జేయవె వాయునందనా! ౭౦

ఉ॥ నీలుని చే మహోదరుఁడు నిర్జితుఁడై పడ మత్తుఁ డుగ్రుఁడై
కాలునిభంగి నాబుసభు గర్మ్యలు చేసియు వానిచే జెడన్
జీలెన మాకెలన్ నిలిపి సిద్ధబలంబు డతికాయు డెమ్మెయిన్
దాలిమిలేక వానరుల దగ్ధము చేయడె వాయునందనా! ౭౧

ఉ॥ వస్రుసూసూతి లబ్ధవరవైభవ మొప్పగ వానరౌఘమున్
జెంకెత్తి ధాన్యమాలిసుతు శ్రీలును లక్ష్మ డోర్బ్వాయు బో
ధనమున గీట దుఃఖపడు తండ్రికి మేలొనరింప దృప్తుడై
ఘనముగ నింద్రజిత్తు డొగి క్రౌర్యము జూపడె వాయునందనా! ౭౨

ఉ॥ రెండవసారి రావణి పరిశ్రమలబ్ధమహాస్త్రతీవ్రవే
గుండగుచున్ వియత్తలి నకుంఠిత వీర్యముతో జరించుచున్
దండి మగంటిమిన్ జెరుప తద్వ్యూహ జిక్కక నేకధీరతన్
భండనమందు నిల్చితివి భద్రమొసంగగ వాయునందనా! ౭౩

చ॥ అని గపిసైన్యమెల్లయును నర్కకులాధిపులున్ బడన్ వడిన్
జని యతివేగ మౌషధుల శైలము దెచ్చి పునస్సజీవులై
దినకర వంశశేఖరులు దేజరిలన్ గపిసేన మేల్కొనన్
దనరిచి జీవనప్రద వదాన్యత గాంచవె వాయునందనా! ౭౪

చ॥ సమయమునన్ సహాయపడజాలగ మున్నె పితామహాస్త్ర పా
తమును సహించి యుంటివి ముదంబున దానిఫలంబు పేర్మిమై
సుమహితకార్య మిప్పగిది శోభిలె గాదె విరించి ముఖ్యులున్
బ్రముదితులై వెలుంగ రిపుభంగము సేసిర వాయునందనా! ౭౫

చ॥ అటుల పితామహాస్త్ర మొగి వ్యర్థము గాగ నికుంభ కుంభులన్
బటుతరయుద్ధ దుర్మదుల బట్టిక ముఖం డనుపంగ సౌరిచే

వాయునందనశతకము.

పటిలుడు కుంభుకుఁ బెనఁగ గుద్దితుఁడైన నికుంభు ముష్టిచే
బటిమ సెడంగ జంపవొకో భండనభూమిని వాయునందనా! ౭౬

రణమున దండిఁ బోవు మకరాక్షుడు నా ఖరసూను డంత జా
రణగణ విభ్రమంబు దగ రాజిలి వానర పావపహ్నా భీ
షణు డగుటన్ రఘూద్వహుడు సత్వయుతైగమునించి వాని ధా
రుణి బడజేయడే దివి మరుత్తులు మెచ్చఁగ వాయునందనా! ౭౭

ఖరసుతు డాజి గూలిన విశాసము దప్పి దశాస్యుఁ డుండ భీ
కరశరు డింద్రజిత్తు పని గైకొని జేయ నికుంభిలంబు వా
నరగుమిచే విఘ్నంపడ నై ఘృణిజూపి సుమిత్రసూనుచే
దురమున జావ [illegible] వె దుందుభు లొప్పఁగ వాయునందనా! ౭౮

తనయుడు [illegible] కోపమున దక్షిణ మాజిని రావణుండొగిన్
ఘనుని సుమిత్రసూను నటు ఘంటలశక్తిని మూర్ఛిలంగ సే
సిన సకలౌషధి [illegible] సిద్ధసగంబును దెచ్చి కార్యమున్
బనిగొని బూను [illegible] బట్టిని నంతట వాయునందనా! ౭౯

మందులకొండకై చనెడి మార్గమునందొగి ధాన్యమాలికిన్
ముందట నక్ర మాటల మూడిని శాపము బోనడంచి నిం
బొందగ మాయమౌని యగు పుణ్యజనున్ బరిమార్చికొండనే
తొందరచే బెగల్చికొని దూకవె లంకకు వాయునందనా! ౮౦

తెచ్చిన ద్రోణశైలమున దీప్తి వెలుంగు మహౌషధంబులన్
మచ్చికతో సుషేణుడు క్రమంబుగ నెల్ల గ్రహించి లక్ష్మణున్
జెచ్చెర మూర్ఛమానునటు జేసి వెలుంగగ రాము డెమ్మెయిన్
జచ్చి జనించినట్లు సహజన్ముని గాంచడె వాయునందనా! ౮౧

బ్రతికిన సోదరుం గలసి బాహుబలంబు విశేషమెదగన్
కృతగుణ టంకృతి ధ్వనుల ఘీంకృతి దిక్కుల బిక్కటిల్లగా
నతివరచాపుడై వెలుగు దాశరథిన్ గని రావణుం డసిన్
నిరాశజేకొనియు బాయకజేయడె వాయునందనా! ౮౨

-శనిని స్యందన వర్గముల్గోడ నంప వే

వాయునందన శతకము.

గమున రఘూద్వహుండు ఘనకౌతుకమొప్ప రథంబు నెక్కి ప
ఙ్క్తిముఖు శరప్రపీడనత ఖిన్నుని జేయుచు విక్రమించినన్
భ్రమగొని తేరిపై బడడె రావణు డెమ్మెయి వాయునందనా! ౭౩

చ॥ సమరముఖంబునన్ దనుజసత్తము డట్లు పరాఙ్ముఖుండునై
సముచితునందగస్త్యు డొగి సౌర రహస్యము రామమూర్తికిన్
గ్రమమున జెప్పిపోవగ జగన్మయమై దగు విక్రమంబుతో
సమరహితార్థియై దశరథాత్మజు డొప్పగ వాయునందనా! ౭౪

చ॥ గగన సముద్ర సామ్యములు గానగరాని విధంబునన్ సమం
బుగ రణకేళి సల్పు రఘుపుంగవ రావణ తుల్యమున్ వచిం
పగ నొగిలేక పోయెనగ భావనజేయగ నెల్లభంగులన్
ఖగ సుర కిన్నరోరగులు కౌతుకమందగ వాయునందనా! ౭౫

చ॥ చిరము శరప్రవేగమున సిద్ధయశుండగు రామభద్రుడ
చ్చెరువుగ దైత్యవర్యు దశశీర్షములన్ సకిరీటకుండలో
త్కరముగ నూరుమారులు తెగంబడజేసిన బుట్టుచుండగా
స్మరణకు దానికారణము చయ్యన వచ్చెగ వాయునందనా! ౭౬

చ॥ వరబలమున్ స్మరించి రఘువర్యుడు మాతలిబోధనంబునన్
సరసిజసంభవాస్త్రమున సన్మతి రావణు గూలనేయగా
సురగరుడోరగాదులొగి శోభిలుచుండగ రావణానుజుం
డగియె సహోదరస్థితికి వ్యాకులమందడె వాయునందనా! ౭౭

చ॥ తదుపరి లోకసమ్మతికి ధర్మవిచక్షణు డంగనామణిన్
విదిత మహాగ్నిసందిశిత విస్ఫుటశుద్ధ పవిత్రమూర్తిగా
బదుగురు దేవముఖ్యులొగి పల్కగ జేకొని పుష్పకంబునన్
బదిలముగా నయోధ్య గను భావము జూపడె వాయునందనా! ౭౮

చ॥ సమరమునందు బడ్డ కపిసైన్యము మేల్కొనినట్లు లేవగా
నమరవరుం డనుగ్రహము నారయజేయ నయోధ్యకయ్యెడన్
విమలమనః ప్రమోదమున వేగమె పోరె విమానమెక్కి తే-

ఘనముగ రఘూద్వహుండొసగు మన్నన గైకొని వాయునందనా!
యగ్రిమ నయోధ్యలో నఖిల కౌతుక మొప్ప మహాభిషేకము
న్దరయగ సత్కృతుల్ వడసి యా రఘురాముని నాజ్ఞ నెల్లరు
న్దల్లి చనంగ నీవచట దాస్యమొనర్చుచు నుండి సర్వము
న్మరచి విబోధనాబ్ధి సుగమంబు వహించవె వాయునందనా! ౯౦

ఉ॥ రాముని సత్ప్రసాదమున రాజిలి భక్తుల బ్రోవ నెల్లెడ
క్షేమవిధాయివై నెగడి శేముషి రామునియందె వర్తిలన్
గీముగ గంధమాదనము గీతిన వహింపగ వాయుభంగి ని
ష్కాముడవై చరించవె ప్రసన్నముఖంబున వాయునందనా! ౯౧

ఉ॥ కోరిక లేకపోయినను గూర్మిని రాముని శాసనమ్మున
వారిజసంభవత్వమును వచ్చెడి బ్రహ్మ యంబునందు స
ద్వారిగ జేయనిర్ధపడి వక్రత లేక జరించుచుండు వం
దారుజనావనోద్యమ ముదారత జూపవె వాయునందనా! ౯౨

చ॥ హిమగిరిపదగంబునన్ నిలిచి యింతిహితంబు గోరి సల్పదివ్యకం
జము గొననేగు భీమునకు సమ్మతి సోదరభావ మేర్పడ
న్సుమహిత విశ్వరూపమును జూపి సహాయము చేయవే సుబో
ధమునను సాహసంబునగ సర్వవిధంబుల వాయునందనా! ౯౩

చ॥ బలమును యశంబు బుద్ధియు శుభంబుగ ధైర్యము నిర్భయత్వము
న్మలికము లేమి వాక్పటిమ మాంద్యవిహీనము నీదుసంస్మృతి
న్దొలగక నుండు నెల్లెడల దోచవు జాడ్యము లెవ్వియుం ధర
న్సలలితభంగి భక్తులను సమ్మతి బ్రోవవె వాయునందనా! ౯౪

చ॥ భవదనుకంపనంబు నిజభక్తులపాలిటి కల్పవృక్షమై
భవభయ నిర్వముక్తి యొగి భాసిలుచుండ భవత్పదాబ్జము
ధ్రువముగ నమ్మినాడ నను దోషినిగా దలపంగ బోకుమా
రవికులవర్ధనాత్మనిధి రాక్షసమర్దన! వాయునందనా!! ౯౫

ఉ॥ ... పుట్టుచుండుటయు తథ్యము మానస వృత్తియుండగా

ఫలములు నైకికంబగుచు భాసిలు నందుకు గుంద యోగ్యమే
కలుములు లేములుఙ్ గలుగు గాలవశంబున గాకపోవునే
చలనములేని నీదరణసంస్కృతి నిత్యము వాయునందనా! ౯౬

జగములను గాలవేగమును సర్వవిధంబుల జూచి చూచి మీ
రగ విపరీతంబుగాని విధి రంజిలుచుండగ భ్రాంతి యేర్పడెఙ్
యుగములు సెల్లినఙ్ జెడునె యొప్పిదమా కులధర్మమెయ్యెడఙ్
సుగమము జూపవయ్య విధి శోభిల నిద్ధర వాయునందనా! ౯౭

చ॥ పురముల బల్లెలఙ్ నిలచి భూసురకృత్యము నిర్వహింప దు
ష్కరమగు కాలమేర్పడియె గర్ణకఠోరములైన నిందలఙ్
బోరలి గృహాంతరంబులను భుక్తికి లేక కృశించి చావ
దగుణములేర్పడెఙ్ ద్విజుల దద్దయు బ్రోవుము వాయున

చ॥ ద్విజులు కులోచితంబులను దీనత లేక దనర్చుచుండినఙ్
గజనుల బాధలేర్పడక గూర్మిని బ్రోవగ బూనువారలై
విజిత దురీహులై మనుచు వేడ్కదలిర్పు మహాత్మ లోప్పగా
భజనమొనర్తు నీచరణ పంకరుహంబుల వాయునందనా! ౯౯

ఉ॥ భూసురరక్షణంబునను బుష్కలమైన హవిస్సులేర్పడన్
ఘాసము గోవులన్ దనుప గాలపయోదము లిచ్చు వృష్టులన్
భాసిలు సస్యసంపదలు బాధలడంగును మానవాళికిన్
మీ సము లెవ్వరీ పనిని మేలని దీర్పగ వాయునందనా! ౧౦౦

ఉ॥ గోవుల విప్రపుంగవుల గూర్మిని గాచెడి దానికన్న సం
భావనమైన ధర్మమిల భాసిల నోపునె మాలమాదిగల్
భూవివరమ్మునన్ బ్రబలి భూసురవర్ణము వేసబోచ్చినన్
బ్రోవగ బూను సద్విమలపుణ్యుడె దేవుడగు వాయునందనా! ౧౦౧

చ॥ కృపగలవేని లోకహితగీతిక వహింపదలంచితేని బ్ర
హ్మపదము బూనువాడవను మాటనిజంబగునేని ఘోరపా
పపుకలి బాధ విప్రులను బాసి యడంగగ విక్రమించ ని

పట్టుపట్టుము తోడ నిన్ దలతు గావ్రము వేగమే వాయునందనా!

చ॥ దినదినమున్ ద్విజుల్ నిగమ దృష్టవిధంబున సంధ్యవార్చుచున్
వినమిత జిహ్వాచాపలము వృత్తిని నొప్పి కులాభిమానమున్
మనమున మానకుండినను మంచి జగంబున శ్రేజరిల్లెడిన్
గనుక ద్విజుల్ కులోచితము గైకొన జేయుము వాయునందనా! ౧౦౩

చ॥ దివిజులు మిన్నకుండినను దివ్యమునుల్ మునివర్యులిట్లు భూ
దివిజులభారగపాటుము మదిన్ దలపోయక మారకుండినన్
వివిధపురాణ ధర్మములు వేదము లాగమనిశ్చయంబులున్
షట్స్థితముగ నీటిబుగ్గలుగ రూపరిబోయెడి వాయునందనా! ౧౦౪

ఉ॥ కోరిక్షత్రియవైశ్యులు ముదంబున నిర్భయవృత్తి వర్తిలన్
వారిజగా వారి డెందముల సంశయముల్ చెడ శుద్ధభావులై
వ్యారిగమనంబునన్ దనరగాశ్వపి బోవగ నైదికంబునే
దారుణశరణ్యమందు దలపన్ దగ బోవుము వాయునందనా! ౧౦౫

ఉ॥ ఏనాగి బోవుచోటికి నహీనకృపామతి దోడునీడగా
బూనికతోడ వర్తిలుచు బూనిన దెల్ల ఫలించ నిత్యమున్
మానక నీ పదాబ్జముల మానసమందొగి జేర్చగొల్చెదన్
దీనుని జిన్న జేయకుము దీనజనావన వాయునందనా!

చ॥ జయజయ! జానకీహృదయ సంకటమోచన! కీర్తిమండితా!
జయజయ! గోష్పదీకృత విశాలసరిత్పతి! నిర్జితాసురా!
జయజయ! దగ్ధదైత్యపుర! సర్వసురాసుర వంద్యవర్తనా!
జయజయ! భక్తవత్సల! నృశంసవిదారణ! వాయునందనా!

ఉ॥ పిన్నమరాజవంశమున బేర్మిని వెంకటసుబ్బయాఖ్యతన్
బున్నమచంద్రు రాగములకు బుట్టితి స్కాందపురంబునన్ మహా
పన్నత గావలెన్ నిను సభక్తి భజించితి సత్ప్రసాద సం
భిన్న విపత్పయోమ్మ్ములను సిద్ధిని సంగుము వాయునందనా!!!

సంపూర్ణము.

13486